# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 200, ఫైర్ ఫాక్స్. బీ.ఏ. 22031.


## తిమింగలము (The Whale)

జాయిసీ మోరీస్ By Joyce Morris 4/06/2000

ఇప్పుడు మనం నేర్చుకొనబోయే అంశము ఇంతకు ముందు మీరు విని యుండవచ్చు. చాలాచాలా సంవత్స రముల క్రితం ప్రభువు నాకు తిమింగలమును గురించిన సత్యము బోధించారు. ఈరోజు కూడా మేము తిమింగలము గురించిన సత్యాలను గురించి పరిచర్య చేయబోతున్నాము. ఇది చాలా ఆశక్తికరమైనది. మీలో కొందరికి 'మోబిడిక్'గారి పుస్తకం జ్ఞాపకం ఉండిఉండవచ్చు. మనము నేర్చుకోబోయే అంశము ఆ పుస్తకంలోని కథతో సంబంధం కలిగియున్నది. దేవుడు నూతన విధానంలో కార్యం చేస్తుంటాడు.

గతవారంలో మరణము, పునరుత్థానం గురించి లూథరుగారి ద్వారా దేవుడు మాట్లాడుటను నేను విన్నాను. సిలువ, పునరుత్థానము మరియు జీవమును గూర్చి ఆయన ప్రసంగించుచున్నారు. ఆయన ప్రసంగం పూర్తగుచుండగా తిమింగలం గట్టునకు వచ్చి మరణించినది. కొంతమంది ఆ భారీ తిమింగలమును ముక్కలుగా కోయుట గమనించితిని. అక్కడ చాలా క్రొవ్వు ఉంది. తిమింగలము లోని క్రొవ్వు, దానినుండి వచ్చే నూనెను గురించిన ప్రాముఖ్యతను మీకు వివరించాలనుకుంటున్నాను. సరే, ప్రభువా! అని చెప్పి ఒడ్డున ఉన్న తిమింగలమును ఎందుకు చూపించుచున్నావు అని అడిగాను. నేను దీనిని అనుసరించాలని నీవు కోరుకుంటున్నావా?అని అడిగాను. తిమింగలమును అర్థం చేసుకొనుటలో కలిగిన అనుభవం నాకు జ్ఞాపకము చేయుట ప్రారంభించాడు. చాలా సంవత్సరాల క్రితం జరిగిన ఈ సంఘటనను నేను మరచి పోయాను. దేవుడు చాలా విషయాలు నేర్పిస్తుఉంటాడు అయితే మానవ స్వభావరీత్యా మరచిపోతు ఉంటాము. పరిశుద్ధాత్ముడు మన జ్ఞాపకశక్తిని తిరిగి బలపరచగలడు.

ఆయన సృష్టించిన జంతువుల ద్వారాను, ఇంకా అనేకవిధాలుగా మనతో ప్రభువు మాట్లాడగలరు. ఆయన సృష్టించిన ప్రతిదానిలో ఆయన ఉనికి ఉన్నది. చేపను గురించి నేనెప్పుడూ చాలా ఆశక్తికలిగి ఉంటాను. నా చిన్నతనంలో నా తండ్రి చేపలు పట్టుటకు నన్ను తీసుకొని వెళ్ళుట జ్ఞాపకము చేసుకొనగలను. నాకు ఈదుట రానికారణంగా నీరు అంటే నాకు చాలా భయము. మాకు ఈదుటకు చిన్నకొలను లేదుగాని పెద్ద సరస్సు ఉన్నది. నా తండ్రి తన చిన్ననావలో నన్ను సరస్సులోనికి తీసుకొనివెళ్ళుట నాకు జ్ఞాపకమున్నది. రోజంతా చేపలగాలము పట్టుకుని కూర్చుండేవారము. ఆ చిన్న చేప వచ్చి మేము పెట్టిన ఎరను తింటుందని భావించి రోజంతా కాచుకొని ఉండుట చాలా బుద్ధిహీనత అని తలంచేదానిని. నా తండ్రి నన్ను ఎందుకు చేపలవేటకు తీసుకొని వెళ్ళుచున్నాడు అనేది ప్రశ్నార్ధకంగా ఉండేది. నన్ను,నా సోదరులను చేపల వేటకు తప్పకుండా తీసుకొని వెళ్ళాలనేది ఆయన నిర్ణయం. అక్కడకు వెళ్ళినప్పుడు యేసు! చేపలు పట్టుటకు సహాయం చేయి అని చిన్నప్రార్థన చేయుట జ్ఞాపకం ఉన్నది. నా గాలమునకున్న ఎరను చేప చిన్నముక్క కొరికితేచాలు చాలాగర్వపడేదానను. మా నాన్న ఎరను గాలమునకు తగిలించేవాడు. వెదరుకర్రలను వాడేవారము. ఎరగావాడే వానపాముల దగ్గర నిలబడలేకపోయేవారము. చేపలకు

వానపాములంటే ఇష్టం. ఈ గదిలో ఉన్న ప్రతిఒక్కరు ఒక చేపవలె, వానపాముల కొరకు వెదికేవారుగాను ఉన్నాము. వానపాము శరీరమునకు శాదృశ్యముగా ఉన్నది. అది మనిషి హృదయంలో ఉన్న లోకసంబంధమైన ఆశలకు సాదృశ్యముగా ఉంది.

మా నాన్న వానపాములను వెదకుటకు నన్ను తీసుకొని వెళ్ళుచుండేవాడు. వాటిని తాకుట అంటే నాకు వాంతి వచ్చినట్లు ఉండేది. ఈ దినాల్లో చాలా మంది వానపాము వలె లోకసంబంధమైన మనస్సు కలిగినవారు. పరలోకపు ఆలోచనలతో ఉండక శరీరపు ఆశలతో ఉంటున్నారు. ఆత్మీయస్థితిలో కాక ఈలోక సంబంధమైన స్థితిలో ఉంటారు. వారు ఈలోకంలో నివసించాలని, లోకవిషయాలలో నిమగ్నమై ఉండాలని ఆశిస్తారు. పరలోకసంబంధులని, క్రీస్తును వెంబడించాలని వారు అర్థం చేసుకొనరు. అందరివలె వారు కూడా ఈలోక సంబంధులుగా ఉండాలని ఆశ పడతారు. సముద్రము నుండి మీరు పూర్తిగా బయటకు వచ్చారు. సముద్రంలో ప్రతివిధమైన చేపలు ఉన్నవి. నీటి అడుగున గాలిగొట్టంలో ఎప్పుడైనా ఆడారా?అటువంటి అనుభవం కలిగియుండుట ఆశక్తికరము. నీటిఅడుగుభాగంలో అనేకవిధములైన చేపలను చూడగలము. నీటిఅడుగున చిన్నవి, పెద్దవి వివిధరంగుల చేపలు ఉంటాయి. నీటి అడుగున అందమైన, రంగు రంగుల చేపలను చూచుట అనేది అత్యంత అద్భుతము. అది అంతా వేరే ప్రపంచం. దేవా, నీవు మాత్రమే వాటిని సృష్టించావు అని వాటిని చూచి దేవునితో చెప్తాము. దేవుడు సముద్రంలో ప్రతిరకమైన చేపలను, దానిదాని ప్రత్యేకతతో రూపించెను. సముద్రం నుండి బయట పడినప్పుడు దేవుడుచే పట్టబడిన చేపవు నీవు. నీవు లోకములో ఉన్నప్పుడు దేవుని గూర్చి ఆలోచించవు. దేవుడు నీకు తెలియదు. నీకు సమస్య వచ్చినప్పుడు మాత్రమే నీవు దేవుని యొద్దకు వస్తావు. ఒకదినాన్న దేవుడు ఒక గాలమును పంపి నిన్ను పట్టుకున్నాడు. నిన్ను ఎలా గాలంతో పట్టాలో దేవునికి బాగుగా తెలుసు. నీవు సముద్రంలో చేపవలె ఉన్నావు. చేపను పట్టుట అంత సులభం కాదు. సరియైన ఎర లేకపోతే చేపలు పట్టలేము అనే విషయాన్ని చిన్నతనంలో నేర్చుకున్నాను. చేపలను పట్టాలనే తలంపుతో గాలమునకు రెండు లేదా మూడు వానపాములను తగిలించేదానను. నా తండ్రితో చిన్న దోనెలో కూర్చుని గాలమునకు ఉన్న జీలుగబండి ముక్క ఎప్పుడు మునిగి తేలుతుందా అని కనిపెట్టేదాన్ని. కారణం జీలుగబండిముక్క మునిగి తేలుతూ ఉంటే చేప ఎరను మ్రింగుటకు సిద్ధముగా ఉన్నదని నాన్న చెప్పేవారు. దేవుని పిల్లలు కూడా ఆవిధంగా ఉన్నారు. దేవుడు మనకొరకు ఆహారమును పెట్టినప్పుడు చేపవలె కొద్దికొద్దిగా కొరుకుతాము. పూర్తిగా గాలమునకు పట్టబడము. చాలామంది క్రైస్తవులు ఆవిధంగా ఉన్నారు. వారు దేవుని సంఘమునకు వెళ్ళి కొద్దికొద్దిగా మాత్రమే ఆహారము కొరుకుతారు. దేవునిలో లోతుగా నాటబడుటకు ఆశపడరు. సముద్రంలోనే ఉండాలని ఆశ పడతారు. ఈ ప్రపంచమే ఆ సముద్రం. ఆ సముద్రము, దానిలోనివి అన్నీ లోక సంబంధమైనవి. దేవుడు ఆయన గాలమును నీ కొరకు వేసినప్పుడు నీవు ఆయన గాలమునకు పట్టబడినప్పుడు నీవు క్రీస్తు శిష్యుడవు కాగలవు. కాని ప్రతి ఆదివారం దేవునివాక్యాన్ని కొద్దికొద్దిగా తింటూ మిగిలిన ఆరురోజులు ఈలోకసంబంధిగా ఉంటూ ప్రతివారం మరల మరల ఇదే చేస్తూ ఉంటే దేవునికి నీ జీవితంలో మొదటి స్థానం ఆయనకు ఇవ్వడానికి నీవు అనుమతించుటలేదు. కొందరు దేవుని స్వాధీనంలో ఉండుటకు ఇష్టపడరు. దేవుడు ఒకవేళ గాలం వేస్తే అది నీ దవడకు తగులుకునేలా వేస్తాడు. దేవుడు చివరిగా నిన్ను గాలంతో పడితే చేపవలె ఆ గాలమును తప్పించుకుని తిరిగి సముద్రంలోకి వెళ్ళాలని శక్తికొలది ప్రయత్నిస్తావు.నీటినుండి

బయటికి వచ్చినవెంటనే చనిపోవునని చేపకు తెలుసు. గాలము దిగిన వెంటనే భయము చేపను ఆవరించి దాని నుండి బయట పడుటకు చేయగలిగిన ప్రయత్నము చేయును. అది పోరాడాలి. ఆహారం అంటే ఇష్టం. కాని గాలం నోటిలో దిగిన కారణంగా ఆహారం తినలేకపోయింది. మత్తయి 13:47. **"మరియు పరలోకరాజ్యము సముద్రంలో వేయబడి నానావిధములైన చేపలను పట్టిన వలను పోలియున్నది"**

నీవు చేపను పట్టి బయటికి లాగినప్పుడు దానికి ప్రాణం ఉన్నంతవరకు కొట్టుకుంటుంది. తరువాత చేప మరణిస్తుంది. దానిని నీవు ఆహారంగా తింటావు. అలాగే నీవు ఈ లోక సంబంధంగా చనిపోయి క్రీస్తులో జీవిస్తున్నప్పుడు మనుష్యులు నీలో ఉన్న క్రీస్తులో పాలిభాగస్తులగుదురు. వారు క్రీస్తును (భుజిస్తారు)లో పోషించబడతారు. కావున దేవుడు నిన్ను నీటి నుండి బయటకు లాగవలసిన అవసరత ఉన్నది. నీరు అనగా మన స్వంత అవగాహనకు సాదృశ్యముగా ఉంది. సముద్రం అనేది మానవులకు మనుష్యుల ఆలోచనలకు సాదృశ్యముగా ఉన్నది. ఆ సముద్రము నీటి అలల ద్వారా విశ్రాంతిలేని స్థితి కలుగుచున్నది. సముద్రము అలలను గమనించావా? అలలు విశ్రాంతి లేకుండా ముందుకు వస్తూ, వెనుకకు వెళుతూ ఉంటాయి. యాకోబు 1:6 **"అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను. సందేహించువాడు గాలిచేత రేపబడి ఎగిరిపడు సముద్రతరంగములను పోలియుండును అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదు".**

సముద్రంవలె మానవుడు విశ్రాంతిలేక యున్నాడు. అతడు నిత్యము అవిశ్రాంతితో ఉన్నాడు. తన స్వచిత్తము అనే సముద్రంలో ఉన్నంత వరకు అతనికి విశ్రాంతి దొరకదు. మానవ ఆలోచనలు అనే నీటితో నిండిన మనస్సులో ఉన్నంత వరకు అతడు అవిశ్రాంతితోనే ఉంటాడు. మన మనస్సు అనేది ఒక తిమింగలము వంటిదని దేవుడు చూపించుట ప్రారంభించాడు. నిజానికి అది సముద్రంలోని బలమైన, భీకరమైన ఆకారం కలిగిన ప్రాణి. మనిషి కూడా అటువలె సముద్రచరము. మీరు పిల్లలుగా ఉన్నప్పుడు అటువంటి జంతువులను గూర్చిన సినిమాలను. చూచారు. నీవు నీటిలోనికి వెళ్ళి వాటిని చూడాలని ఆశపడి ఉండవచ్చు. లేక అది నిన్ను మ్రింగివేయునని భయపడి ఉండవచ్చు. నీకు నీవే ఒక భీకర సముద్రచరమని గ్రహించలేవు. అది నిన్ను ఆశ్చర్యచకితుని చేయును. దేవుడు లేకుండా మనిషి ఒక మృగస్వభావము గల వ్యక్తి. హత్య చేసే స్వభావం, దొంగిలించే స్వభావం, ద్వేషించేస్వభావం, అత్యాస, అసూయ గల స్వభావం. దేవుడు మానవునిలో క్రీస్తు స్వభావము ఇచ్చే వరకు అతను మృగస్వభావం కలవాడే. ఈలోకంలో ఉండాలని ఆశపడే వారందరు యోనావంటి వారేనని దేవుడు నాకు చూపించియున్నాడు. యోనాకు దేవుడు తెలుసు. యోనా ఎందుకు దేవునిమీద తిరుగుబాటు చేసాడో దేవునివాక్యం చూస్తే తెలుస్తుంది. దేవా ఇది నీకు చేయవలసిన అవసరం లేదు. నీవు చెప్పినది చేయనవసరం లేదు. కారణం నీవు నన్ను క్షమిస్తావు అని తెలుసు. వాక్యములో సరిగానే ఉన్నది. యోనా 4:2. **"యెహోవా, నేను నా దేశమందుండగా ఇట్లు జరుగునని నేననుకొంటినిగదా! అందువలననే నీవు కటాక్షమును, జాలియును, బహుశాంతమును, అత్యంత కృపయు గల దేవుడవై యుండి పశ్చాత్తాపపడి కీడు చేయక మానుదువని నేను తెలుసుకొని దానికి ముందుగానే తర్షీషునకు పారిపోతిని"** నీ కృప నాపై చూపెదవని తెలుసు. నీవు దయ, కరుణ గలవాడవని నాకు తెలుసు. అందుకే నీకు విధేయత చూపలేదు. అతని తిరుగుబాటును బట్టి

తిమింగలము కడుపులోనికి వెళ్ళియున్నాడని అక్కడే అతని జీవితం లో ముగింపు అని తెలియదు. దేవునికి నీవు అవిధేయత చూపి ఆయన మాటకు నీవు తిరుగుబాటు చేసినప్పుడు నీకు తెలియకుండా నరకమును నీ కొరకు సృష్టించు కొనుచున్నావు. ఎలా దేవునికి అవిధేయులుగా అవుదుము? దేవునిని అన్ని విషయాలలో స్తుతించకపోవడం, మరియు ఆయన చిత్తమును నెరవేర్చకపోవడం ద్వారా ఆయనకు అవిధేయుల మగుదుము. 1థెస్స 5:18 "ప్రతి విషయమునందును కృతజ్ఞతలు చెల్లించుడి. ఇలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయంలో దేవుని చిత్తము.

మన జీవితంలో అనేకమైన శ్రమలు, పరీక్షలు మరియు అనుభముల గుండా వెళ్ళుచున్నప్పుడు ప్రతివిషయంలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలని దేవుడు చెప్పుచున్నాడు. అది చాలా కష్టము. కృతజ్ఞత చెల్లించనపుడు తిరుగుబాటు చేయుచున్నావు. మరియు నీ మనస్సులో నరకానికి చోటు ఇస్తున్నావు. కృతజ్ఞత నియమును అనుసరించినట్లయితే మనము క్రీస్తులో నడుచుచు ఆయన మాటకు విధేయత చూపగలము మరియు మనము మార్పు పొందుటకు సిద్ధపడు చున్నాము అని ప్రభువు చెప్పి యున్నాడు. ఆయన వేరే లోకమునకు వెళ్ళుటకు సిద్ధపడుచున్నాడు అని శిష్యులకు చెప్పుచున్నాడు. ఇదే విషయాన్ని ఆయన పదేపదే చెప్పియున్నాడు. ఒక గోధుమ గింజ భూమిలోపడి చనిపోయినప్పుడే అది మొలకెత్తుతుంది అని ప్రభువు చెప్పియున్నాడు. ఈ మార్పు నాలో కలగాలంటే నేను చనిపోవాలని ఆయన చెప్పుచున్నాడు. ఆయన వచ్చిన స్థలం ఒకటున్నది. అదే మనకొరకు ఏర్పాటు చేయబడిన స్థలము అని నేను నమ్ముచున్నాను. దీనిని గురించి సరియైన అవగాహన కలిగిన వారు ఆయనకు కావాలి. నీవు ఎంతవరకు అర్థం చేసుకోగలుగుచున్నావో అది ఆయనకు కావాలి. ఉన్నత స్థలమునకు వెళుతున్నట్లు యేసుకు తెలుసు. ప్రభువు మూడు సంవత్సరములు ఈలోక పరిచర్యలో తిరిగియున్నాడు. దీనికంటే ఉన్నతమైన ప్రదేశం ఒకటున్నదని ఆయనకు తెలుసు. అది నిత్యత్వము. భూమికి పునాదులు వేయబడకమునుపు ఆయన తండ్రితో ఉన్న స్థలమునకు తిరిగివెళ్ళుచున్నట్లు ఆయన ఎరుగును. అది గొప్ప మహిమగల స్థలము. ఆయన అక్కడకు వెళుతున్నప్పుడు అక్కడ ఒక్క కుమారుడు మాత్రమే కాదు, అనేకమంది కలిగిన సమూహామునకు ఆయన అధిపతిగా ఉంటాడు అని ఆయన ఎరుగును. మానవ మనస్సులోనికి ఆయన వెళ్ళగలడు. ప్రపంచంలో అనేకమంది హృదయాలలో ఆయన రూపాన్నిచ్చాడు. ఆయన ఉన్నచోటనే ఉన్నట్లయితే ఆవిధంగా చేసి ఉండేవాడు కాదు. ఆయన ప్రతివిషయములోను చనిపోయి ప్రతిదాన్ని త్యాగముచేసినప్పుడు మాత్రమే తరువాత రాజ్యములోనికి వెళ్ళగలడు అనే విషయము యేసుకు తెలుసు. తన స్వంత చిత్తాన్ని ఆయన పూర్తిగా విడిచిపెట్టాడు. ఆయన అంటున్నాడు, **"నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను"** మత్తయి 26:39. సిలువపై భరించవలసిన శ్రమ ఆయన ఎరుగును, గాని ఆ శ్రమ క్షణికమే. యేసు చనిపోయినప్పుడు సిలువమీద నుండి తొలగించారు. నీవు పునరుత్థానం జీవంలో జీవిస్తున్నావు కాని దేవుడు నిన్ను పరిపూర్ణ పునరుత్థాన జీవంలోనికి నడిపించడానికి ఆయన మనలను సిద్ధపరుస్తున్నాడు. నేను దినదినము చనిపోవుచున్నానని పౌలు చెప్పి యున్నాడు. నీవు కూడా నిన్ను నీవు ఉపేక్షించుకుని, నీ సిలువను ఎత్తుకొని మరియు పౌలువలె దినదినము చనిపోవాలి అని చెప్పియున్నాడు. ఇది సరియైనదా? కాదా? అనే విషయాన్ని ఆలోచించే విషయంలో ఉపేక్షిం

చుకోవాలి. ఇది నీ యిష్టాన్ని త్యాగం చేయడం. కొన్నిసార్లు నీవు ఈ విధంగా తలంచవచ్చు, ఓహ్ ప్రతిదినము సిలువను ఎత్తుకొని, నన్ను నేను ఉపేక్షించుకొని యేసును వెంబడించ వలసిన త్యాగపూరిత జీవితము ఇది అని నీవు అనుకోవచ్చు. కాని దేవుడు అన్నాడు, జాయిసీ,ఆ సమయం చాలా సమీపముగా ఉంది (ఆయన ఏర్పరచిన సమయం) స్వచిత్తము విషయంలో చనిపోయి క్రీస్తును జీవితాంతము వరకు అనుసరించిన వారు ఆ స్థలమునకు అనగా ప్రతిదినము చనిపోనవసరములేని స్థలమునకు వెళ్ళుదురు. నేను యేమి చెప్తున్నానో మీకు అర్థం అవుతుందా? క్రీస్తు ను పోలి లేని ప్రతి విషయాన్ని ఆయన దహించివేసినప్పుడు నీవు చనిపోవుటకు యేమీ ఉండదు. నీలో ఉన్నదానిని దహించివేయుటకు, నిన్ను మార్చుటకు ఆయనను అనుమతించిన కొలది చివరిగా ఆయన అగ్నితో దహించివేయుటకు నీలో ఏమీ మిగిలిఉండదు. మత్తయి 16:24. **"అప్పుడు యేసు తన శిష్యులను చూచి- ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకుని, తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను"**.

తిమింగలము అనేది సముద్రచరములన్నిటిలో కెల్లా పెద్దది. అది విస్తారమైన క్రొవ్వుతో నిండియున్నది. శరీర ఆశలను ఆహారంగా ఆహ్వానిస్తూ శరీర ఆశలను తీర్చుకునే మానవ మనస్సుకు ఇది సాదృశ్యంగా ఉన్నది. ఫిలిప్పీ 3:18లో చూచినట్లయితే **''అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు. వీటిని గూర్చి అనేక పర్యాయములు చెప్పి ఇప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను. నాశనమే వారి అంతము. వారి కడుపే వారి దేవుడు. వారు తాము సిగ్గు పడవలసిన సంగతుల యందు అతిశయ పడుచున్నారు. భూసంబంధమైన వాటియందు మనస్సు నుంచుచున్నారు''** దేవుడు యోనాను తిమింగలము కడుపులోనికి వెళ్ళుటకు అనుమతించుటకు గల కారణం తన శరీరకోర్కెను తీర్చుకొనే అనుభవంలో తన స్వంత నరకాన్ని మనసులో సృష్టించుకున్నాడు. తిమింగలము కడుపులో ఉన్నప్పుడు నరకములో ఉన్న అనుభవాన్ని యోనా చెప్పియున్నాడు. నరకము అనగా నిర్వచనము వ్యర్థమైన ఆలోచనలతో నింపబడి మనసులో నెమ్మది లేకపోవడమే నరకము. నీ స్వంత ఆలోచనలు, హేతుబద్ధమైన తలంపులతో ఉండుటయే నరకము. సముద్రము మానవ ఆలోచనలకు సాదృశ్యముగా నున్నది. దేవుని దృష్టిని కోల్పోయి మానవ నేత్రములతో మీ చుట్టూ ఉండే పరిస్థితులను, సమస్యలను చూచుటే నరకము. సముద్రము నుండి బయట పడుట నేర్చుకునేవరకు అనేకమైన ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తూ ఉంటాయి. సముద్రం నుండి బయటకు వచ్చినట్లయితే నీవు చనిపోతావు. ఆహారము తినిపించుట యేమీ ఉండదు. తినుటకు వానపాముల అవసరం ఉండదు.

వాక్యము పురుగు (వానపాము)ను గూర్చి ఏమి చెప్పుచున్నదో నీకు తెలుసా? **''నరకమున వారి పురుగు చావదు", అగ్ని ఆరదు.** మార్కు 9:44. అగ్ని అనేది శ్రమలు, శోధనలు, నిందలు . క్రీస్తు మనసు నీలో పనిచేయకుండ, నీ మనస్సు ప్రకారము నీవు నడుచుకున్నప్పుడు ఇవి జరుగును. శరీరము మరణించకపోయినప్పటికి పురుగు జీవము కలిగియుండును. ఈ పురుగు శరీరమును తినుచుండును. అగ్ని ఆరిపోలేదు. యౌవనస్థుడా! ఇది సత్యముకాదా? ఇప్పుడు తిమింగలమును గూర్చి ఆలోచిద్దాం.మొబె డిక్‌గారి కథలో కెప్టెన్ ఆహబ్ తిమింగము పాత్రను పోషించాడు. దేవుడు మనకు చెప్పే సత్యములకు సాదృశ్యముగా ఈ కథ ఉన్నది. మన మనస్సు తిమింగలమునకు సాదృశ్యము. మనుష్య ఆలోచనలు అనే సముద్రములో మన మనస్సు పాలిభాగము కలిగియున్నది. అది పంచేంద్రియముల ద్వారా కారణ

ములను వెదకుటలో పాలిభాగము కలిగియున్నది. శరీర ఆశలను కలిగియున్నది. బయటకు వెళ్ళి ఈలోకంలో విహరించాలని ఆశ పడుచున్నది. మనసు ఆవిధంగా ప్రవర్తించుటకు తయారు చేయబడినది. తిమింగము ఒక ఓడను కూడా బ్రద్దలు చేయగల శక్తివంతమైనది . అది సముద్రము లోని భీకరచరము. అదేవిధంగా కొంతమంది ఇతరుల జీవితాలను చిన్నాభిన్నము చేయగలరు. ఇటువంటివారి వలన అనేకుల జీవితాలు నాశనమైపోయినవి. ద్వేషము, కోపము కారణంగా ఈ స్థితి కలుగుచున్నది.

దేవుడు చెప్పినది మనం అర్థం చేసుకోవాలని కొన్నిసార్లు సంకేతాల ద్వారా మనతో మాట్లాడతాడు. తిమింగము నీటిలో కదులుచున్నపుడు అలలు వస్తాయి. తిమింగమును పొడవాలని ప్రయత్నించినపుడు అది నీటిలో పారిపోతూ అలలు సృష్టిస్తుంది. అది దేవుని స్వరము వినని, దేవుని అనుసరించని, దేవుని ఆత్మచేత నడిపించబడని మనసునకు సాదృశ్యముగా నున్నది. మనసు అనే సముద్రపు తిమింగలము శరీర ఆశలను బట్టి నడచుచున్నపుడు నాశనమేగాని, జీవమును తీసుకుని రావడం లేదు. యోబు కష్టకాలంలో ఉన్నప్పుడు తన హృదయం వెలిగింపబడి "నేను సముద్రమునా?" అని ప్రశ్నించాడు. నేను సముద్రపు భీకరజీవినా? నా ప్రాణము జీవము కంటే శ్రమను, మరణమును కోరుచున్నదని ఆయన చెప్పాడు. యోబు 7:12-15. **"నేనొక సముద్రమునా? సముద్రములోని భుజంగమునా? నీవెందుకు నామీద కావలి ఉంచెదవు. నా మంచము నాకు ఆదరణ నిచ్చును. నా పరుపు నా బాధకు ఉపశాంతి ఇచ్చును అని నేననుకొనగా నీవు స్వప్నముల వలన నన్ను బెదిరించెదవు. దర్శనముల వలన నన్ను భయపెట్టెదవు. కావున నేను ఉరితీయ బడవలెనని కోరుచున్నాను. ఈనా యెముకలను చూచుటకన్నా మరణ మొందుట నాకు ఇష్టము"** ఇది ఆశక్తికరంగా లేదా? మానవహృదయం క్రీస్తులో ఉన్న జీవముకంటే మరణమును కోరుచున్నది. అది అవిధేయతను కోరుచున్నది. యోనా దేవునికి అవిధేయత చూపినప్పుడు తిమింగలము కడుపులోనికి నెట్టబడ్డాడు. యోనా తనకు తాను తన ఆత్మను వ్యర్థముగా ఎంచుకున్నాడు. సూర్యు నిక్రింద ఉన్న ప్రతిది వ్యర్థము. క్రీస్తు మనసుకు కలిగినది మాత్రమే జీవము. ఆత్మలో నడుచుట మరియు యేసుకు విధేయులగుట మాత్రమే జీవమును సూచించగలదు.

మనము గెత్సెమనే తోటలో ఉన్నాము. ఈ మాట చాలాకాలంగా తెలిసినవారిని తగిన మూల్యము చెల్లించి నీకు కలిగినదంతా ఆయన కొరకు వదలుకోమని దేవుడు కోరుచున్నాడు. మీలో ప్రతిఒక్కరిని ఇదే విషయాన్ని కోరుతున్నాడు లేకపోతే నీవిక్కడ ఉండేవాడవు కావు. ఆయన కొరకు వారి జీవితాలను అర్పించమని ఆయన కుమారులైన వారినందరిని కోరుచున్నాడు. ఆ మూల్యము చెల్లించుటకు మీరు ఇష్టపడుచున్నారా? చివరి వరకు ప్రయాణం చేస్తారా? నీముందున్న ఆనందము కొరకు సిలువ శ్రమలను భరిస్తారా? యేసు సిలువను భరించినది ఒకేఒక కారణం తన ఎదుట ఉంచబడిన ఆనందము కొరకు. దేవుడు నీ కొరకు సిద్ధపరుస్తున్న తన మహిమను, ఆనందమును నీవు చూడగలితే అంతము వరకు శ్రమలను నీవు భరించగలవు. అనగా నిన్ను అవమానపరచినపుడు దానిని భరించి నీ జీవితమును దేవుని కొరకు అర్పించగలవు. ఈ సృష్టి అంతటి కొరకు యేసు తన పూర్తి జీవితాన్ని అర్పించాడు. యేసు సిలువకు మేకులతో కొట్టబడినట్లు మనము కొట్టబడనవసరం లేదు. నీవు నేను దేవునికి చూపిన అవిధేయకరమైన అంశాలు మాత్రమే సిలువ వేయబడాలి. మన చేతులు, కాళ్ళు మరియు మనస్సును పాపము

చేయుటకు ఉపయోగించాము. వాటికొరకు యేసు సిలువవేయబడ వలసి వచ్చింది. శరీర ఆశలకు సాదృశ్యముగా ఉన్న తిమింగలమును యేసు సిలువపైకి తీసుకొని వెళ్ళాడు. అనగా ఆదామును సిలువ వేసాడు. అందుచేత సాతాను ఓడించబడ్డాడు. లూకా 10:18 **"ఆయన సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితిని".** ఆదాము సిలువ వేయబడిన కారణాన సాతాను ఓడించబడ్డాడు. కాని మనము మరల మన శరీర ఆశలను తీర్చుకొనుట ద్వారా తిరిగి అతనిని జీవింపజేయుచున్నాము. యేసు నాలుగు వేరువేరు స్థాయిల ద్వారా వెళ్ళియున్నాడు. మనము అనుసరించుటకు ఆయనే మనకు మాదిరియై యున్నాడు అనే విషయం నాకు తెలుసు అందులో ఏవిధమైన అనుమానము లేదు.

మొదటి నిర్ణయం ఆయన మూల్యం చెల్లించుటకు ఇష్టపడి మూల్యం చెల్లించియున్నాడు. నా చిత్తము కాదు, నీ చిత్తమే జరిగించమని తండ్రితో చెప్పియున్నాడు. ఈ ప్రక్రియ జరుగుచున్నప్పుడు అక్కడ ఏమి జరుగుచున్నదో తెలియని స్థితిలో శిష్యులున్నారు. ఆయన చెప్పిన మాటలు వారు నమ్మలేదు. దేవుని మహిమార్థం దేవుని కుమారులుగా తీర్చబడటం, మరియు మనము దేవునిలో మార్పు పొందుట అనే సత్యాలను మనం మన హృదయంలో నమ్మలేని స్థితిలో ఉండవచ్చు. రోమా 8:19 **"దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరిచూచుచు కనిపెట్టుచున్నది"** దేవుడు చూపించిన దానిని నమ్మక నిద్రపోవు శిష్యులవలె ఉన్నాము. వారు యేసును నమ్మక మూడుసార్లు మత్తులోనికి జారిపోయియున్నారు. యేసుప్రభువువారు సమాధిలో ఉన్నప్పుడు సమాధి బయట అందిరిలోను ఉన్నది అవిశ్వాసము మాత్రమే. ఆయన సమాధి నుండి తిరిగి లేస్తాడని ఎవరు నమ్మలేదు. అందరిలోను భయము, అపనమ్మకము ఉన్నది. ప్రస్తుత ప్రపంచము అంతా భయములోను, అపనమ్మకములోను ఉన్నది. పరమగీతము 8:7 **"అగాధము సముద్రజలము ప్రేమను ఆర్పజాలదు. నదీ ప్రవాహములు దానిని ముంచివేయజాలవు. ప్రేమకై ఒకడు తన స్వాస్థ్యమంతా ఇచ్చినను తిరస్కారముతో అతడు తోసివేయబడును.''** నీ గృహములో నీకున్నదంతయు ప్రభువు కొరకు ఇచ్చినప్పుడు నీవు నిందించబడతావు అని పై వాక్యం చెప్తుంది. యేసు తన జీవితాన్ని అంతటిని మరియు తన కున్నదంతయు ఈ సృష్టి కొరకు, మానవుల కొరకు అర్పించడానికి నిర్ణయించుకున్నప్పుడు ఆయన నిందను, అవమానమును భరించవలసి వచ్చింది. ఆయన సిలువ మీద మరణిస్తున్నప్పుడు మనుష్యుల దృష్టికి చూడ నొల్లని వాడుగా మారిపోయాడు. కొన్నిసార్లు నీవు అసాధారణమైన పరిస్థితుల గుండా వెళ్ళు చున్నప్పుడు ఇతరులు నిన్ను అపహాస్యము, హేళన చేసినప్పుడు దేవుడు నీలో తన సిలువ కార్యాన్ని చేస్తున్నాడు అని వారు గ్రహింపరు. ఆయన పునరుత్థాన మహిమ లోనికి నిన్ను తీసుకు వెళుతున్నాడు.

పౌలు చెరసాలలో పెట్టబడినప్పుడు, ఆయన పరిచర్య ప్రభలు టకు సహాయపడుచున్నారని వారు అర్థం చేసుకొనలేదు. ఆయన పరిచర్య ప్రభలమగుచు ప్రభువు మహిమార్థమై జరుగుటకు దేవుడు నిన్ను అనేకవిధములైన పరిస్థితుల గుండా తీసుకొని వెళతాడు. వారు యేసు ముఖముపై ఉమ్మి, ఆయన వస్త్రములను పంచుకొనిరి. దాని ద్వారా ఆయన వస్త్రము మీకు ఇచ్చుటకు ఆశ పడుచున్నాడు. మీకు ఉన్న ముల్లును తీసుకొని ఆయన తలమీద కొట్టించు కున్నాడు. దాని ద్వారా మానవ ఆలోచనలను ఆయన తీసుకొని క్రీస్తు మనసును మీకిచ్చుట కొరకు.

నేను మీ కొరకు చనిపోయి మీ పాపములన్నిటి కొరకు మూల్యము చెల్లించియున్నాను అని సిలుపై ఉన్నప్పుడు యేసు చెప్పియున్నాడు.

దానికి ప్రతిగా నన్నును, నా నీతిమత్వమును, నా మనసును నీకు ఇచ్చాను. నా నడకను, నా రాజ్యమును, నా మహిమను నాకున్నదంతయు సమస్తమును నీకిచ్చి యున్నాను అని ఆయన చెప్పాడు.

నా పిల్లలారా! నాకున్నదంతా మీకిచ్చాను. నేను సిలువపై చనిపోయినప్పుడు నాకున్నదంతా మీకిచ్చాను. నా వస్త్రములు ఇచ్చాను. నీ యొక్క నీతిమత్వమును మీకు తొడిగాను. నాప్రేమతో మిమ్మల్ని కప్పాను. నిత్య రాజ్యమును మీకిచ్చాను. నా రాజ్యమును మీకనుగ్రహించుట నాకు సంతోష మైయున్నది. మీరు ఏర్పరచబడిన జనాంగముగాను, రాజులైన యాజక సమూహముగాను మిమ్మును చేశాను. సముద్రములో నుండి భీకరంగా అలలు ద్వారా వెళ్ళే సముద్రపు తిమింగలము వలె ఉండరాదని ఆయన సమస్తమును ఆయన మనకు యిచ్చియున్నాడు. మన జీవితాలలో అలల ద్వారా వెళ్ళుట ద్వారా మన మనసులలో అనేకమైన సమస్యలు కలిగియున్నాము. ఈ లోకములో ఉండినను ఈ లోకసంబంధులుగా ఉండక హృదయమున ప్రశాంతత కలిగిన మెరుగైన జీవితాన్ని ప్రభువు మీకిస్తానన్నాడు. తిమింగము ఒడ్డునకు వచ్చినప్పుడు అది మరణించినదై యుండెను.నీవు క్రీస్తులో ఈ లోక సంబంధముగా మరణిం చినప్పుడు నీవు దేవుని అభిషేకము అనే తైలమును కలిగి ఉండగలవు. ప్రభువుతోను, ఆయన ఆత్మతోను కలిసి నడచుచున్నప్పుడు, దేవుని తైలము నీలో నుండి బయటికి ప్రవహించును. నీలో ఉన్న సమస్త కార్యములు సిలువవేయ బడినట్లయితే అన్నివేళలందూ క్రీస్తు మనసును కలిగిఉంటావు. నీవు భౌతికంగా ఎక్కడికి ప్రయాణిం చకపోయినను నీలోనున్న అభిషేకం ఇతరుల హృదయంలోనికి ప్రవహిం చును. నీవు కూర్చుని క్రీస్తు అభిషేకమును నీలో నుండి బయటకు వెళ్ళుటకు అనుమతించబడగలవు.

తిమింగలము ఒడ్డునకు వచ్చి మరణించినప్పుడు జాలరులు దాని చర్మము ఒలిచి, దానిలోని నూనెను తీసి దానిని అనేకమైన గృహములలోని దీపములు వెలిగించుటకు ఉప యోగించేవారు. నేను మరియు మీరును ఈ లోకమునకు వెలుగు అని యేసు చెప్పెను. భీకరమైన సముద్రచరమును ఆయన పోలికలోనికి, ఆయన మహిమ, ఆయన దయలోనికి, దయారసము అనే రూపములోనికి మారుస్తున్నాడు.. యేసుక్రీస్తును నీ స్వరక్షకునిగా అంగీకరించి పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు నీ హృదయంలో ఒక పోరాటం ప్రాంరభమగును. నీవు ఆయన వద్దకు వచ్చువరకు అన్ని పోరాటములు నీకు కలుగలేదు. ఈ పోరాటములలో నీ శరీరము ఆత్మకు విరోధముగా పోరాటము చేయును. నీలో క్రీస్తును నీవు కలిగిఉంటే, నీవు పరిశుద్ధాత్మను కలిగి క్రీస్తు మనసుని కలిగిఉంటావు. నీవు పరిశుద్ధాత్మతో నింపబడినపుడు మొదటిగా నీలో జరిగేది నీవు పరీక్షంపబడి శోధింపబడతావు. క్రీస్తు అరణ్య ములోనికి వెళ్ళినపుడు ఆయన శోధింపబడ్డాడు. అరణ్యములాంటి నీ జీవితములోని ప్రతి విషయాన్ని పరీక్షించి శోధింపబడటానికి మరియు తన పరీక్షలో నిలబడగలిగి, ఆయనకు విధేయత చూపువారి కొరకు దేవుడు కనిపెట్టుచున్నాడు. పరీక్షలు అనేవి నీలో ఉన్న బలహీన విషయాలను బయలు పరచును. అనేకమంది ప్రేమికులు మరియు దేవునికంటే ఎక్కువగా ప్రేమించే విషయాలు నీ మనస్సులో ఉన్నవి. ఇది నిజము కాదా? నిన్ను తిరిగి ఆ సముద్రము లోనికి అనగా లోక సంబంధమైన మనస్సులోనికి తీసుకొనిపోయే అంశమును దేవుడు నీకు బయలు పరచును. దేవుడు అరణ్యము గుండా నిన్ను తీసుకొని వెళతాడు గాని నిన్ను అరణ్యములో విడిచిపెట్టడు. తిరిగి వెనుకకు తీసుకు వస్తాడు. నీవు అరణ్యములో ఉన్నప్పుడు ఆయన మాటను వినలేవు, ఆయన సన్నిధిని అనుభవించలేవు. ఆయన ఎక్కడికి వెళ్ళాడో అని ఆశ్చర్యపడతావు.

అరణ్యము అనేది నీ మనస్సుకు బయట కాకుండా మనసులోనే ఏర్పడుతుంది. దృష్టి ద్వారా కాక విశ్వాసము ద్వారా నడవాలి అని ఇది నేర్పిస్తుంది. దేవుని సన్నిధిని నీవు గ్రహించకపోయిన ఆయన నీవెంటే ఉన్నాడు. ఆయన నిన్ను ఎన్నటికి ఎడబాయడు అనే విషయాన్ని ఈ అరణ్యపు అనుభవము నీకు నేర్పిస్తుంది.

ప్రతి క్రైస్తవుడు అరణ్య అనుభవమును పొందాలి. దాని ద్వారా చాలా ప్రాముఖ్యమైన విషయాలను నేర్చుకోగలము. నీవు ఇతరులెవ్వరిమీద కాకుండా ఆయనమీదే ఆధారపడుట నేర్చుకుంటావు. న్యాయాధిపతులు 3:1-4 **"ఇశ్రాయేలీ యులకును, కనానీయులకును జరిగిన యుద్ధములన్నిటిని చూడనివారందరిని శోధించి, ఇశ్రాయేలీయుల తరముల వారికి అనగా పూర్వము ఆ యుద్ధములను ఏమాత్రము చూడనివారికి యుద్ధముచేయ నేర్పునట్లు యెహోవా ఉండనిచ్చిన జనములు ఇవి. ఫిలిష్తీయుల అయిదుగురు సర్దారుల జనులును, కనానీయులందరును, సీదోనీ యులును, బయల్హెర్మోను మొదలుకొని హమాతునకు పోవు మార్గము వరకు లెబానోను కొండలో నివసించు హివ్వీయులును యెహోవా మోషే ద్వారా తమ తండ్రులకిచ్చిన ఆజ్ఞలను వారు అనుసరింతురో లేదో తెలుసుకొనునట్లు ఇశ్రాయేలీ యులను పరిశోధించుటకై ఆ జనములను ఉండనిచ్చెను."**

పరమగీతము 8:5 **"తన ప్రియునిమీద ఆనుకొని అరణ్య మార్గమున వచ్చునది ఎవతె?"** పురుగులు, పాములుతో ఉండి, ఎండిపోయిన ఆ అరణ్యపు స్థలములో నిన్ను ఆయన వదిలిపెట్టకుండా ఉన్నందుకు ఆయనను స్తుతిస్తున్నాను. నీ స్వచిత్తమును, నీ స్వంత ఆలోచనలను నీవు వదిలి ఆయన మీద ఆనుకొనే వరకు ఆయన నిన్ను పరీక్షిస్తాడు. నీలో ఆయనను పోలి లేని విషయాలను నీకు చూపిస్తాడు. దేవుడు నిన్ను వదిలేశాడు అని నీవు అనుకుంటావు కాని ఆయన నిన్ను ఎన్నడును వదలడు. నీ జీవితంలో జరుగుచున్న ప్రతి విషయాన్ని ఆయన కనిపెడుతూ, పరిశీలిస్తూ ఉంటాడు. ఆయన మీద ఆనుకొనేటట్లుగా ఆయన నీకు ఎల్లప్పుడూ బోధిస్తూ ఉంటాడు.**"తన ప్రియునిమీద ఆనుకొని అరణ్య మార్గమున వచ్చునది ఎవతె?"** పరమగీతము 8:5. ఆయన మనస్సునుగూర్చి చెప్పుచున్నాడు. అరణ్యము గుండా ప్రయాణించే మనస్సు క్రీస్తుమీద ఆనుకొని ఆధారపడుట నేర్చుకొనినది. అరణ్య అనుభవము లేకపోతే క్రీస్తుమీద ఆధారపడుట నేర్చుకొనలేము. క్రీస్తుమీద ఆనుకొనుట నేర్చుకొనినప్పుడు ఆయనమీద ఆధారపడతావు. నీతలను క్రీస్తు రొమ్ముపై ఆనుకొనుట ద్వారా నీ విశ్వాసమును, ప్రేమను వెల్లడి చేయగలవు.

పరమగీతము 8:5 **"జల్దరు వృక్షము క్రింద నిన్ను లేపితిని. అచ్చట నీ తల్లికి నీ వలన ప్రసవవేదన కలిగెను. నిన్ను కనిన తల్లి యచ్చటనే ప్రసవ వేదన పడెను".**

పై వచనము సంఘమును గూర్చి మాట్లాడుచున్నది. గర్భమున మోసి, జన్మనిచ్చి ఒక బాలునిగా తయారు చేసినది.

పరమగీతము 8:6 **"నిన్ను కనిన తల్లి ఇచ్చటనే ప్రసవవేదన పడెను. ప్రేమ మరణమంత బలమైనది కావున నీ హృదయముమీద నన్ను నామాక్షరంగా ఉంచుము, నీ భుజమునకు నామాక్షరముగా నన్నుంచుము".**

నీ జీవితములో తాళపుచెవి యేదనగా ఆయన సంపూర్ణమార్గాన్ని నీవు అనుసరించుటయే. నీ మార్గమంతటిలోను నీవు ఆయనను ప్రేమించాలి. తండ్రికిని, క్రీస్తుకును మధ్యఉన్న ప్రేమ, మరియు ఆయన ఎదుట ఉంచబడిన ఆనందమే ఆయన మన కొరకు ప్రాణము పెట్టుటకు కారణమైనది.

సహించుట అనేది శక్తివంతమైన మాట. అంతము వరకు సహించాలి. నీవు క్రీస్తులో ఎలా మొదలుపెట్టావు, ఎలా సంపూర్తి చేశావు అనేది కాదు గాని శ్రమలోను, ఒత్తిడిలోను క్రీస్తును ఎలా పట్టుకుని ఉన్నావు అనేది ప్రాముఖ్యము. క్రీస్తుతన ఎదుట ఉంచబడిన మహిమ ఆయన సిలువ శ్రమను సహించుటకు కారణమైనది. అది ఈలోకమునుండి తరువాత లోకములోనికి జరిగే మార్పు. ఓర్పు, సహనము గలవారు దేవుని దృష్టిలో ఎంతో విలువైనవారని ఈ దినము నేను ప్రకటించు చున్నాను. ఓర్పు, సహనము నీలో కలగాలంటే ఒక్కటే మార్గము. శ్రమ అంటే నీవు ఇష్టపడకపోయినా నీవు దానిగుండా వెళ్లగలగాలి. అగ్ని అంటే నీవు ఇష్టపడకపోయినా దానిగుండా వెళ్ళాలి. నీలోను, నాలోను ఆయన స్వభావమును పనిచేయుటకు అటువంటి క్రియ చేస్తాడు. ఓర్పు అనగా శ్రమలో నిలబడి ఉండుట. ప్రభువు కొరకు అవమానమును, వ్యతిరేకతను భరించుట.

యేసు కావాలనుకుంటే సిలువపై నుండి దిగి ఉండేవాడు. సిలువపై ఆయన దేవుడుగా ఒక్కమాట పలికితే అగ్ని దిగివచ్చి అక్కడివారినందరిని కాల్చి చంపివేయును. పదివేల మంది దూతలు దిగివచ్చి ఆయనను సిలుపై నుండి దింపగలిగి ఉండేవి. మనుష్యులు చూచేదానికంటే ఉన్నతమైన దానిని దృష్టించుచున్నాడు గనుక ఆవిధంగా చేయలేదు. మనుష్యులు ఆయనను ఆయన పొందే శ్రమను చూచుచున్నారు. శ్రమ శరీరమునకు ఆనందమిచ్చేది కాదు మరియు చూచుటకు వికారమైనది. నీవు శ్రమలు, శోధనలు గుండా వెళ్ళుచు, దేవుని కార్యము నీలో జరిగించు చున్నప్పుడు ఈలోక సంబంధి దానిని చూచుటకు ఇష్టపడదు. నీవు విడువబడినవాడవు. కంటికి ఇంపుగా ఉండదు కాబట్టి శరీరము ఇష్టపడదు. వారు క్రీస్తును అపహాస్యము చేసారు. మరణము వరకు ఓర్పు కలిగి మూడు స్థాయిల గుండా ఆయన వెళ్ళియున్నారు.

పరమగీతము 8:6 ‘‘ప్రేమ మరణమంత బలమైనది” మరణమును జయించుచున్నది ప్రేమయే. అసూయ నరకమంత కౄరమైనది. మరణమును జయించునది నీలో ఉన్న ప్రేమయే. అది దేవుని ప్రేమ మరియు ఆయనతో నీకున్న సంబంధము. జయించేది అదియే. అసూయ నరకమును సృష్టించునని నీకు తెలియునా? ఎవరి గురించైనా అసూయ కలిగిఉంటే నీకు నీవే నరకములోనికి నెట్టుకొనుచున్నావు? మన పిల్లలు నివసించే ఈ ప్రపంచము అంత సుళువైనది కాదు. నీ పిల్లలు సమాజము లోను, పాఠశాలలోను ఎంతో పోటీని అనుభవించుచున్నారు. అందమునకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇచ్చుచున్నారు. చాలామంది పిల్లలు బాగీ పేంట్స్ కి దూరముగా ఉంటున్నారు. దానిని బట్టి నేను దేవుని స్తుతిస్తున్నాను. పిల్లలు తమ తల వెంట్రుకలు ఎరుపు, పచ్చ మరియు ఉదారంగులలో మార్చుకోవ డానికి ప్రయత్నిస్తూ వాటి మీద మనస్సు పెడుతున్నారు. వారి గృహ ములలో వారు నిర్లక్ష్యము చేయబడిన కారణముతో ఇతరులచేత గుర్తిం పబడాలని ఆరాటపడుతున్నారు. అభద్రతాభావము వలన గుర్తింపు అవసరం. అసూయను బట్టి అభద్రతాభావము ఉన్నదని తెలియుచున్నది. చాలా కౄరమైన విషయాలు ఈదినాల్లో పాఠశాలలో జరుగుచున్నవని నీకు తెలుసా? ఏడు సంవత్సరముల అబ్బాయి చిన్న అమ్మాయిని చంపివేశాడు. ఆ తరువాత రోజు ఒకటవ తరగతికి చెందిన ముగ్గురు అబ్బాయిలు అసూయతో ఒక అమ్మాయిని మాటలతో చంపివేశారు. అసూయ అనేది దుష్టసంబంధమైనది. తమకు అసూయ ఉన్నదని ఎవ్వరు అంగీకరించరు. ఒకవేళ అది సత్యము అయితే ఆ విషయమును దాచరు. దేవుని కుమారులకు వారి స్థానాలు తెలుసు. వారి స్థాయిల నుండి క్రిందకు దిగరు. వారెవరో వారికి తెలిసిన కారణాన ఇతరులున్న స్థాయినిబట్టి అసూయ చెందరు. క్రీస్తులో నీవు ఎవరివో నీకు తెలిసినప్పుడు వేరొకరి

వలె నీవు ఉండవలసిన అవసరంలేదు. పిల్లలు ఇతరులను అనుసరించాలని ప్రయత్నము చేయుచున్నారు. అనేక సంవత్సరముల నుండి నేను గమనించుచున్నాను. గాయకులను, నాట్యము చేయువారిని, సినిమా తారలను అనుసరించాలని కొంతమంది పిల్లలు కోరుచున్నారు. గాని ఆయన పోలికను మాత్రమే మనము కలిగి ఉండాలని దేవుడు కోరుచున్నాడు. పిల్లలు వారికి తెలియనిదాని కొరకు వెదుకుచు న్నారు. మీరు దేవునిచే పిలువబడి ఇతర మనుష్యులకు వేరుగా ఉండినందున ద్వేషించబడుచున్నారు. "నీ తల్లిగర్భములో ఉండినప్పుడు నీవు ప్రత్యేకమైన వ్యక్తివిగా ఉన్నావు" దేవుడు పిలిచినప్పుడు అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్న కారణాన నీవు ప్రత్యేకమైన వ్యక్తివిగా ఉండబోవుచున్నావు. పిల్లలు నన్ను ఎందుకు ఇష్టపడుట లేదు. లేకవారు నన్ను ఎందుకు అంగీకరించుట లేదు అని చాలాసార్లు ఆశ్చర్యపడుతూ ఉంటావు. వారిచేత అంగీకరించబడుటకు అన్ని ప్రయ త్నములను చేస్తావు. వారి స్నేహమును కొనటానికి ప్రయత్నిస్తావు. నీకు నీవుగా ఉన్నట్లయితే అన్నివిధాలా మంచిదని నీవు జ్ఞాపకముంచుకో. దేవుడు ఒక స్నేహితుని నీ దగ్గరకు తీసుకొని వస్తాడు. నీలాంటి స్నేహితుని దేవుడు తీసుకొనివస్తాడు. నీవొక ప్రత్యేకమైన వ్యక్తివిగా ఉండబోవు చున్నావు. నీకు ఇష్టం ఉన్నా లేకపోయినా దేవునిలో నీవు విజయం పొంది అసాధారణమైన బలమైన వ్యక్తిగా ఉంటావు. ఇతరులవలె నీవు ప్రతిస్పందించకపోవుట, ఇతరుల వలె హృదయంలో సణుగుడు లేకపోవుట దీనికి కారణం. క్రీస్తు సమాధానమునకు నిలకడయైన ప్రయాణము చేయుచు న్నావు.

పరమగీతము 8:7. **"అగాధసము ద్రజలములు ప్రేమను ఆర్పజాలవు. నదీప్రవాహములు దానిని ముం చివేయ జాలవు. ప్రేమకై ఒకడు తన స్వాస్థ్యమంతా ఇచ్చినను తిరస్కా రముతో అతడు త్రోసివే యబడును"** (నీచముగా నెంచబడుట, తిరస్కరిం చబడుట)

ఇదే తాళపుచెవి. మానవ ఆలోచనలు అనే సముద్రములోనికి నీవు వెళ్ళినపుడు నీ జీవితంలో ఎతుపల్లాలు, బాధలు మొదలగును గాని దేవునికి నీకు మధ్యవున్న ప్రేమ నిన్ను ఆ జలములలో నుండి బయటకు లాగును. ఆ ప్రేమే తాళపుచెవి. కొన్నిసార్లు ఆలోచనలు వరదవలె వచ్చి నీ మనస్సును నింపును. కొన్నిసార్లు ఎవరోచేసిన క్రియ నీ మనసులో నాటుకొని పోవును. అటువంటి ఆలోచనలు నుండి వెనుకకు రావడం నేను నేర్చుకున్నాను. నా మనస్సును దేవునిమీద కాకుండా వేరొకదానిమీద పెట్టినట్లయితే తిరిగి వరదలో కొట్టుకొనిపోయి అగాధము అడుగునకు వెళ్ళిపోవును. ఒక్కొక్క సారి నీకు తెలియకుండా ఇతరుల ప్రవాహములో నీవును కొట్టుకొని పోవుదువు. దానికి కారణం ఇతరులంటే అంత శ్రద్ధ నీవు కలిగి యుండుటయే.

క్రీస్తుకు, నీకు మధ్యవున్న ప్రేమ మాత్రమే ఆలోచనలు అనే వరదలో నీవు కొట్టుకొనిపోకుండా నిన్ను కాపాడగలదు అని బోధించడానికి దేవడు ప్రయత్నిస్తున్నాడు. పరమ గీతము 8:7 "ప్రేమకై ఒకడు తన స్వాస్థ్యము అంతయు ఇచ్చినను" అనేది మూలవచనము. క్రీస్తు ఉన్నతస్థాయిని పొందుటకు తనకున్న స్వాస్థ్యము లేక తన ఇష్టమంతటిని తండ్రికి గెత్సెమనే తోటలో అప్పగించాడు. తన చిత్తమును దేవునికి అప్పగిస్తే ఏమి జరుగునో ఆయనకు తెలుసు. తనకున్నదంతా దేవునికి అప్పగించినప్పుడు ఆయన దారు ణంగా విడువబడతాడు.

నీలో ఉన్న సమస్తమును దేవునికి అప్పగించినప్పుడు క్రీస్తు సిలువపై విడువబడినట్లుగా నీవును విడువ బడతావు. క్రీస్తుకు నీకు మధ్యవున్న ప్రేమ కారణంగా ద్వేషించబడతావు. ఇది గొప్పసంగతి కాదా?

మనందరివలె యోనా కూడా కఠినమనస్సు కలవాడు. మనము పొందిన శ్రమలను బట్టి విసుగుచెం

దినప్పుడు వాటిని మరల అనుభవించుటకు ఇష్టపడము. నీవు శ్రమపడిన వాటిద్వారా వినయమును నేర్చుకుంటావు. శ్రమలను బట్టి వినయము నేర్చుకుంటావు. అలా నీవు నేర్చుకొనకపోతే నీ మనసులో చోటు చేసుకునే నరకములో నీ జీవితము అంతమగుతుంది.

ఉదాహరణకు నేను ఉదయం నిద్రలేచిన తరువాత ఎవరైనా నాకు బాధ కలిగించినప్పుడు నేను పిచ్చిదానిలా తయారవుతాను. కాని నేను దేవుని స్వరమును వింటాను. ఎల్లప్పుడు ఆనందించు, ప్రతి విషయములోను కృతజ్ఞతా స్తుతులు చెల్లించు అనే స్వరము నా మనసున వినిపిస్తు ఉంటుంది. వారు నా యెడల చేసినదానిని బట్టి నేను సంతోషించాలా? నేను అలాగు చేయలేను అని నా మనసు అంటుంది. దేవుని వాక్యమునకు, ఆత్మకు నన్ను అప్పగించుకొనుటకు తిరస్కరిస్తాను. ఆ విధంగా చేయడం ద్వారా దేవునికిని, ఆయన వాక్యమునకు విధేయత చూపకపోవుటను బట్టి నా మనస్సులో అనేకమైన నరకములను సృష్టించుకొనుచున్నాను.

దేవుడు యోనాను నీనెవె పట్టణమునకు వెళ్ళి ఆ ప్రజలు వారి పాపముల విషయమై పశ్చాత్తాప పడవలెనని ప్రకటన చేయమని దేవుడు చెప్పినప్పుడు దేవుని మాటకు అవిధేయత చూపాడు. పశ్చాత్తాపము అనగా మనస్సు మార్పు చెందటం. నీవు పశ్చాత్తాపడుతూ, ఉన్నప్పుడు మార్పుచెందుతూ,చివరకు క్రీస్తువంటి మనస్సు వచ్చేవరకు మార్పు చెందుతూ ఉంటావు. నీ మనస్సు దేవుని స్వాధీనములోనికి వచ్చిన స్థితిని నీవు అనుభవించగలవు. అది లోకసంబంధమైన మనస్సు అంతరించి క్రీస్తు మనస్సును పొందుకొనుట. పశ్చాత్తాపపడే ప్రతి సమయంలోను నీ మనస్సు మారుతూ ఉంటుంది.

దేవునిమీద తిరుగుబాటు చేసినచో ఆయన నిన్ను సముద్రములోనికి త్రోసివేయును. యోనాను సముద్రము లోనికి త్రోసినవేసిన మనష్యులు మనకు తెలుసు. వారు తుఫానును ఎదుర్కొనినప్పుడు వారు ఓడలో ఎవరు దేవునిమాటకు అవిధేయులయినవారు అనే ప్రశ్న వారిని వేధించింది. యోనాను వదిలించుకొంటే తుఫానును వదలించుకోవచ్చు అని వారు భావించారు. నన్ను సముద్రములో విసిరివేయండని యోనా చెప్పినప్పుడు అతన్ని సముద్రములోనికి త్రోసివేసిన వెంటనే తుఫాను ఆగిపోయింది. అంతా నిమ్మళము. యోనాకు అర్థం కాకముందే ఓడలో ఉన్నవారికందరికి ఏమి జరుగుచున్నదో అర్థమయ్యింది. వారు యోనాను సముద్రంలో విసిరివేసినప్పుడు తుఫాను ఆగిపోయినది. యోనా అవిధేయత తన చుట్టూ ఉన్నవారికందరికి నరకాన్ని సృష్టించింది. యోనాను త్రోసివేసినప్పుడు తుఫాను ఆగిపోయెను. తుఫాను ఆగిపోయినప్పుడు అక్కడివారందరు మిక్కిలి భయపడిరి. యోనా 1:16. **"ఇది చూడగా ఆ మనుష్యులు యెహోవాకు మిగుల భయపడి ఆయనకు బలి అర్పించి మ్రొక్కుబడులు చేసిరి"**

ఇది దేవుని పని అని గ్రహించి దేవునికి బలి అర్పించారు. యోనా బలి అర్పించకముందే ఓడలోనివారు తమకు తాముగా దేవునికి బలి అర్పించారు. యోనాను మ్రింగుటకు గొప్ప మత్యమును దేవుడు ఏర్పాటు చేసాడు. అది ఒక తిమింగలము అని నేను నమ్ముచున్నాను.

సహజముగా మీలో ఎవరు కూడా తిమింగలము కడుపులో ఉండిఉండరు అని నాకు తెలుసు. దేవుడు యోనాను తిమింగలము కడుపులో పెట్టి తిరిగి ఒడ్డున కక్కించాడు. తిమింగలము కడుపులోనికి వెళ్ళినప్పుడు అక్కడ ఇరుక్కుపోతామని తెలుసు. వాసన భరించరానిది. ఆ కడుపులో కొన్ని చచ్చిన చేపలు ఉండి ఉండవచ్చు. ఈ సముద్రచరము కడుపులోనికి వెళ్ళినప్పుడు (లేక శరీర కోర్కెలలో చిక్కుకొనినప్పుడు) అక్కడ ఉన్న చచ్చిన జంతువులలో కలిసిఉన్నప్పుడు అనగా పాపములో ఉండి శరీర ఆశలను తీర్చుకొనేవారుగా ఉన్నప్పుడు

దుర్గందం అంటుకుంటుంది. అది మురికి, వికారం, అపవిత్రం. తిమింగలము కడుపు అంతా అపవిత్రము. అది నీ మనస్సులో నున్న నరకమునకు సాదృశ్యముగా నున్నది. నీ మనస్సులో ఉన్న నరకమునకు వెళ్ళినప్పుడు ప్రతి ఆలోచన, తలంపు, అబద్దాలు నీ దృష్టిని మరల్చును. నీవు క్రీస్తు మనస్సును కలిగినప్పుడు మాత్రమే తిన్ననైన దృష్టిని కలిగి ఉంటావు. పరిశుద్ధాత్ముడే సత్యమును కలిగిఉన్నాడు. నీవు తిమింగలము కడుపులో నుండి బయటకు వచ్చినప్పుడు దేవునికి మొర్రపెట్టుట ఒకటే మార్గము. దేవుని నీ హృదయ ఆశలలోనికి అనుమతించినచో వాటి నుండి దేవుడు నిన్ను బయటకు తీసుకొని వచ్చును. కొందరు తిమింగలము కడుపులో నుండి ఎప్పటికి బయటకు రాకపోవుట విచారం.

పౌలు తన పత్రికలలో తాను విశ్వాసులకు మాదిరిగా ఉండులాగున తను క్రీస్తును పోలి నడుచుకున్న ట్లుగా మీరు కూడా నడుచుకోవాలని కన్నీటితో బ్రతిమాలాడు. ఎవరైతే వారి స్వంత ఇష్టాన్ని ఆరాధిస్తారో వారు సిలువకు శత్రువులు. ఈ విషయాన్నే పౌలు చెప్పుచున్నాడు. వారు శరీర ఆశలను పూజిస్తారు. యోనా తిమింగలము కడుపులో ఉన్న తన బాధను బట్టి నీరసించిపోయాడు.

మనము సృష్టించుకొనిన నరకముల కారణంగా దేవునికి మొర్ర పెడతాము. **“నేను ఉపద్రవములో ఉండి యెహోవాకు మనవి చేయగా ఆయన నాకు ప్రత్యుత్తరమిచ్చెను”** శరీర కోర్కెలు నరకమును సృష్టించునవి. యోనా 2:2 **“పాతాళగర్భములో నుండి నేను కేకలు వేయగా నీవు నా ప్రార్ధన అంగీకరించియున్నావు”** దేవుడు అంటున్నాడు, నీ స్వంత ఆలోచనలలోనికి నిన్ను వెళ్ళనిచ్చు చున్నాను. నీవు వెళ్ళి నీ ఇష్టానుసారంగా నీ స్వంత ఆలోచనలతో నీ హృదయంను నింపుకో అని దేవుడు చెప్పుచున్నాడు. యోనా విషయంలో ఇదే జరిగినది. అప్పుడు యోనా ఈవిధంగా మొర్రపెట్టుచున్నాడు- యోనా 2:4 **“నీ సన్నిధిలో నుండి నేను వెలివేయ బడినను నీ పరిశుద్ధ ఆలయము తట్టు మరల చూచెదననుకొంటిని. ప్రాణాంతము వచ్చినంతగా జలములు నన్ను చుట్టుకొనియున్నవి, సముద్ర అగాధము నన్ను ఆవరించియున్నది. సముద్రపునాచు నా తలకు చుట్టుకొనియున్నది”** అని ఇంకా చెప్పుచు యోనా 2:8 **“అసత్యమైన వ్యర్థ దేవతలయందు లక్ష్యముంచు వారు తమ కృపాధారమును విసర్జింతురు”.**

వ్యర్థతల యందు కాక క్రీస్తు కృపలోనే నిలిచియుండాలనే సత్యాన్ని యోనా నేర్చుకున్నాడు అనే విషయాన్ని మీకు చెప్పాలనుకుంటున్నాను. ఈ సత్యాన్ని ఈ పాఠంతో అనుసంధానం చేసి ముగించుకుందాం. యోనా పశ్చాత్తాప పడ్డాడు కావున ఈ సత్యమును నేర్చుకున్నాడు. తన మనస్సును మార్చుకున్నాడు. నీవు నీనెవె వెళ్ళి నేను చెప్పినది ప్రకటించుమని దేవుడు చెప్పాడు. నీనెవె ప్రజలు పశ్చాత్తాపపడినప్పుడు యోనా నిశ్చేష్టుడయ్యాడు. ఆ పట్టణం అంతా పశ్చాత్తాపడినది. దేవుడు ఎవరిని నశింపచేయక ఆ పట్టణమును రక్షించాడు. అందరిని రక్షించాడు. వారందరు నరకము గుండా వెళతారు అని ఆశ పడిన యోనాను ఈ సంఘటన దుఃఖపరిచినది. నేను పొందినట్లు వారు నరకమును, శ్రమను ఎందుకు అనుభవించలేదు, నేను అనుభవించిన తిమింగలము కడుపు అనుభవము వారెందుకు అనుభవించలేదు అని వాపోయాడు. దేవుడు చెప్పిన సుళువైన సూచనలు వారు పాటించారు. యోనా 4:1,2లో ఈవిధంగా చెప్పబడియున్నది- **“యోనా దీని చూచి బహుచింతాక్రాంతుడై కోపగించుకొని, యెహోవా- నేను నా దేశమందుండగా ఇట్లు జరుగునని నేననుకొంటినిగదా?** యోనా దేవుని దేశములో లేడుగాని తన స్వంత మనస్సు అనే దేశములో ఉన్నాడు అని

గమనించండి. **<u>“అందువలననే నీవు కటాక్షమును, జాలియు, అత్యంత కృపయు గల దేవుడవై యుండి పశ్చాత్తాపపడి కీడు చేయక మానుదువని నేను తెలుసుకొని దానికి ముందుగానే తర్షీషునకు పారిపోతిని”</u>**

రమ్ము, వచ్చి నా మాట వినుము అని ప్రతి సమయంలోను మనస్సు నీతో సంభాషించును. ముందుకు వెళ్ళి చేయుము, దేవుడు క్షమిస్తాడు అని చెప్పును. నీవు వెళ్ళబోయే నరకములను గూర్చి నీ మనస్సు చెప్పదు. ఒక నిర్ధిష్టకాలమునకు ఆనందము కొరకు చేసేదే పాపము. యోనా తన స్వంత ఇష్టమును నెరవేర్చుట ద్వారా తర్షీషు ఓడపై కొంత ఆనందమును పొందినప్పటికి అది ఎక్కువ సమయం నిలువలేదు. ఆనందము క్షణికమే. తన పాపము తనను సరిచేసినది.

దేనినైనా చూచి మనం దారి తప్పకూడదు. మీ తల్లిదండ్రుల యెడల మీరు అబద్ధమాడితే వెంటనేగాని ఆ తరువాత గాని అది మీమీదికి వచ్చును. నా చిన్నతనంలో నేను చిన్న మంచి అబద్ధమేగాని చెడ్డ అబద్ధం ఆడుటలేదుకదా అని అనుకునే దానను. చిన్నమంచి అబద్ధం అనేది ఏదీ లేదు. అబద్ధాలన్నీ చెడ్డవే. నేను గాని నా సోదరుడుగాని అబద్ధమాడితే మేము అబద్ధము ఆడాము అని అందరూ అంటారు. అది ఆదాము స్వభావం. దేవుడు ఆదామును అడిగినప్పుడు ఇది అవ్వ చేసినది అని చెప్పాడు. తప్పును అవ్వపై పెట్టుటకు ఆదాము ప్రయత్నించాడు. ఒక అబద్ధం రెండవ అబద్ధమునకు దారి తీయును. చాలామంది అనేక అబద్ధాలు ఆడుట ద్వారా వారి స్వంత అబద్ధములను వారు నమ్ముతారు. కొందరు ఏ విషయము గూర్చి అయినా నిన్ను నమ్మించగలరు. క్రియలలో కూడా వారిని చూడగలము. నీవు చివరకు నమ్మేంతగా నిర్ధారణకు వస్తావు.

సాతాను అబద్ధములకు తండ్రి. అలాగే ఆదాము కూడా. నీ అబద్ధాలన్నీ నిన్ను వెంటాడతాయి. ఇంతకుముందు జరిగినది మరల జరుగును. ఎవరైనా అబద్ధమాడితే అది నిన్ను అధికముగా గాయపరచును. అబద్ధము బాధను కలుగజేయును. నీ యౌవ్వనకాలమందే ఈ సత్యాలు నేర్చుకొని దానిని జీవితానికి అన్వయించుకోవాలని దేవుడు కోరుచున్నాడు. కొన్నిసార్లు తల్లిదండ్రుల మాటకు విధేయులగుట (చాలా) కష్టము. నా చిన్నతనంలో నా తండ్రి అంటే భయం వలన ఆయనతో మాట్లాడేదానను కాదు. నా తల్లితో కూడా అంతే. ఆమె మమ్ములను బెత్తముతో కొట్టుచుం డెడిది. ఎవరితో మాట్లాడాలో తెలియదు. ఇప్పుడు తెలిసినట్లుగా అప్పుడు యేసు నాకు తెలియదు. నిన్ను శ్రమ పెట్టేదానిని గూర్చి ఆయనతో మాట్లాడినట్లయితే ఆయన సహాయం చేస్తాడు. అప్పుడు నీ తల్లిదండ్రుల యొద్దకు వెళ్ళి మాట్లాడగలవు. నీవు వారితో మాట్లాడుటకు సరియైన సమయమును ప్రభువు తెలియజేస్తాడు. ఎవరితోనైనా మాట్లాడవలసిన అవసరం ఉన్న సందర్భాలు తారసపడతాయి. నిన్ను అర్థం చేసుకునేవారు నీకు కావాలి.

తల్లిదండ్రులారా! మీ పెల్లలకు పేర్లుపెట్టి పిలువవద్దు. అది వారిని బాధ పెట్టే విషయము. వారిని గద్దించుటకంటే ఎక్కువగా ప్రేమించండి. వారిని పేర్లు పెట్టి పిలిస్తే దాని ప్రభావం వారి జీవితముంతా పనిచేస్తు ఉంటుంది. ఈ విషయాలన్నిటిని మనం నేర్చుకుని విశ్వాసజీవితమునకు అన్వయించుకున్నట్లయితే మన జీవితంలో మార్పును చూడగలము.

ఈ విషయాలన్నిటిని మనకు నేర్పించుటకు మన మంచి దేవునికి కారణమున్నది. ఈ దినం ఒక క్రొత్తవిషయం నేర్చుకున్నవారు మీ చెయ్యి చూపండి. మంచిది.

సొరకాయలో ఏమి ఉంటుందో మీకు తెలుసా? చాలా విత్తనములు ఉంటాయి. సొరపాదు సొరకాయ కాయును. తీగ ఆ ప్రాంతమంతా విస్తరించును. దాని కాయను బావినుండి నీరు తీయుటకు ఉపయోగిస్తారు. భారతీయులకు అది

తెలియును. భారతీయులకు అనేక రకాల పరిమాణములలో కూరకాయలు దొరుకును. వాటిని చక్కగా ఉపయోగించుకోగలరు. అసలు ప్రపంచములో సొరకాయను ఎందుకు సృష్టించాడు అని ఆశ్చర్య పోతుంటాము. దేవుడు యోనా గ్రంథం ద్వారా ఏమి చెప్పాలని ప్రయత్ని స్తున్నాడు. యోనా 4:6,10 చూడుము. దేవుడు అంతా సిద్ధముచేసి ఉంచాడు. ఆయన సొరచెట్టును మరియు పురుగును కూడా సిద్ధపరచాడు. యోనాను, మరియు సొరచెట్టును సృష్టించిన వాడను నేనే అని దేవుడు అంటున్నాడు. సొరకాయ దేవుని వాక్యమునకు, ఆత్మకు సాదృశ్యముగా ఉన్నది. సొరచెట్టు తనకు నీడనిచ్చినప్పుడు యోనా ఎంత సంతోషముగా ఉన్నాడు అనే సత్యాన్ని దేవుడు బోధిస్తున్నాడు. సొరచెట్టు ఇచ్చిన నీడను బట్టి యోనా అత్యంత ఆనందభరితుడుగా ఉన్నాడు. సొరకాయ నిండా విత్తనములుండును. అవి దేవుని వాక్యమునకు, ఆత్మకు సాదృశ్యము. దేవుని వాక్యమును, ఆయన ఆత్మ ద్వారాను నీ మనస్సునకు నీడ ఇచ్చుటకు నీవు అనుమతిం చినట్లయితే నీ మనస్సును దేవునివాక్య స్వాధీనం చేస్తున్నట్లే.

ఇశ్రాయేలీయులు వారి నొసళ్ళమీద చిన్నగుర్తులు ఎందుకు పెట్టుకుంటారు? దాని ద్వారా దేవుని వాక్యాన్ని నేర్చుకొనుచున్నారని అర్థం. మనస్సులో బద్రపరచుకొనుటకు ప్రయత్నం చేయుచున్నారు. నీ మనస్సులో కూడా దేవుని వాక్యాన్ని భద్రం చేసుకోవాలని దేవుడు కోరుచున్నాడు. దేవుని వాక్యం నీ మనస్సుకు నీడ నిచ్చుటకు అనుమతించినట్లయితే నీవు ఆత్మలో నిలిచి ఉంటావు. నీవు క్రీస్తు మనసును కలిగిన కారణాన ఆనందమును, నెమ్మదిని పొందుతావు. ఆ స్థితికి మనము యెవ్వరము వెళ్లియుండ లేదు. పురుగు వచ్చినప్పుడు ఏదోఒకటి జరుగును అని గుర్తుం చుకోండి.

యోనా 4:2 **<u>"అందువలననే నీవు కటాక్షమును, జాలియును, బహు శాంతమును, అత్యంత కనికరముగల దేవుడవై యుండి, పశ్చాత్తాపపడి, కీడుచేయక మానుదువు అని నేను తెలుసుకొని దానికి ముందుగానే తర్షీషునకు పారిపోతిని. నేనిక బ్రతుకుటకంటే చచ్చుట మేలు; యెహోవా నన్నిక బ్రతుకనీయక చంపుమని యెహోవాకు మనవి చేసెను".</u>**

యోనా తన స్వచిత్తము విషయమై చనిపోయి క్రీస్తులో జీవించుట మంచిదని పూర్తిగా అవగాహన చేసుకున్నాడు.

గలతీ 2:20 పౌలు **<u>"నేను క్రీస్తుతో కూడా సిలువవేయబడి యున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు"</u>**

యోనా 4:4 **<u>"అందుకు యెహోవా– నీవు కోపించుట న్యాయమా?"</u>** అని అడిగెను. యోనా పట్టణము వెలుపలికిపోయి దానికి తూర్పువైపున ఒక గుడారము వేసుకొని కూర్చొండి ఆ పట్టణమునకు ఏమగునో అని వేచి చూచుచుండెను. 6 వ వచనము **<u>"దేవుడైన యెహోవా సొరచెట్టొకటి ఏర్పరచి అతనికి కలిగిన శ్రమ పోగొట్టుటకై అది పెరిగి యోనా తలకు పైగా నీడ ఇచ్చునట్లు చేసెను"</u>** అకస్మాత్తుగా ఈ సొరకాయ తీగనుండి వచ్చుచున్నది. ఆ తీగ యేసు క్రీస్తు.

యోహాను 15 లో విశ్రాంతిలోనికి వచ్చుట గూర్చి క్రీస్తు చెప్పుచున్నాడు. పదిహేను అనగా విశ్రాంతి. దేవుని వాక్యం మరియు ఆత్మ మన మనసునకు నీడగా ఉండినపుడు మనము విశ్రాంతి పొందగలము.

యోనా 4:6 "దేవుడు సొరచెట్టును తయారుచేసి అతని వేదన నుండి విడుదల కలుగునట్లు అది అతని తలమీదుగా వచ్చునట్లు చేసెను. నీ ఆనందమును పోగొట్టుకొని ఉండవచ్చు. ఓటమి పాలైన స్థితిలోను, దిగులుతోను నీవు ఉండవచ్చు. దిగజారిన స్థితిలో ఉండవచ్చు. కలతచెంది వెనుకబడిన స్థితిలో ఉండవచ్చు. ఈ ఉదయం ప్రసిద్ధి చెందిన ఒక సువార్త గాయకుని చూసాను. అతని పేరు తెలియదు.

కొన్నినెలలుగా అతను దిగులుతో ఉన్నట్లు చెప్పాడు. క్రైస్తవ సంఘానికి వెళ్ళుచున్ననూ తన దిగులు నుండి బయటికి రాలేకపోయాడు. అతనికి చాలా సమస్యలు ఉన్నవి అని చెప్పాడు. కుటుంబములో మరణం సంభవించినది. ఆర్థిక సమస్యలు, ఇంకా అనేక సమస్యలు, ఏవిధమైన గురిలేని స్థితిలో నిరుత్సాహముతో దిగులుగా ఉన్నాడు. అతను చూసేదంతా సమస్యలే. ఒకరోజు దేవుడు 1థెస్సలొనికయులకు 5:18 చదువమని చూపించాడు. **<u>"ప్రతి విషయమందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. ఇలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము"</u>** ఆ వాక్యము ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట ప్రారంభించినపుడు తనకున్న నిరాశ నిస్పృహలనుండి బయటకు వచ్చిన పరిస్థితిని స్పష్టంగా చూస్తున్నాడు. దేవుని వాక్యం అతని మనస్సుకు నీడగా ఉండుట ప్రారంభమైనపుడు ఆ దేవుని వాక్యం అతనిని ఆ నరకం నుండి బయటకు తెచ్చినది. దేవునికి స్తుతి స్తోత్రం చెల్లించుట ద్వారా అతనికున్న దిగులు నుండి బయటపడ్డాడు. నీవు ఎటువంటి శ్రమల ద్వారా వెళ్ళుతున్నప్పటికి పరవాలేదు. పిల్లలు ఇది నేర్చుకోవలసిన ప్రాముఖ్యమైన విషయం. మీ పాఠశాలలో మీ చదువులోగాని, ఇతర పిల్లలతోగాని, ఉపాధ్యాయులతోగాని మీకు సమస్యలు ఉండవచ్చు. ఆ సమస్య నిమిత్తం దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలని మరువవద్దు. ఆయన మీపట్ల చేసిన వాటికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించి ఆయన ఏమైయున్నాడో దానికి స్తుతులు చెల్లించుడి. స్తుతులు చెల్లించుట ద్వారా మీ మనస్సు సమస్య నుండి బయటకు వచ్చును.

గమనించండి, దేవుడైన యెహోవా ఒక సొరచెట్టును తయారుచేసి యోనా తలమీదుగా నీడ వచ్చునట్లు చేయుట ద్వారా దుఃఖము నుండి బయట పడాలని దేవుడు ఆశించాడు. దేవుని వాక్యం మరియు ఆత్మ అతని తలపై నీడగా ఉన్నది. కావున యోనా ఆ సొరచెట్టు నిమిత్తము అత్యంత ఆనందభరితుడైనాడు. దేవుని మాట నిమిత్తం కూడా సంతోషించాడు. మీరు ఇక్కడికి వచ్చి పరలోక రాజ్య వర్తమానము వినినపుడు ఉద్రేకభరితులౌదురు. దేవుని రాజ్యము నీతియు, సమాధానమును, పరిశుద్ధాత్మనందలి ఆనందమునై యున్నది. అది మాంసము తినుటలోగాని, త్రాగుటలోగాని లేక దర్శనము కలుగుట లోగాని లేదుగాని పరిశుద్ధాత్మునిలోనే ఉన్నది. అది నీతియు, సమాధానమును, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది.

దేవుడు చేసినది ఏమిటో గమనించండి. దేవుడు సొరచెట్టును సృష్టించాడు మరియు పురుగును కూడా సృష్టించాడు. దేవుడు యోనాకు ఒక విషయమును బోధిస్తున్నాడు. పురుగు శరీరమునకు సాదృశ్యముగా ఉన్నది. ఈరోజు దేవునిలో ఎంతో ఆనందంగా, సంతోషంగాను గడపవచ్చు. గాని పురుగు రేపటిదినం ఏవిధంగా ఉంటుందో చూపిస్తుంది. నేను చెప్పేది గ్రహిస్తున్నారా?

పురుగు ఏమి చేయబోవుచున్నది? సాతానుడు దొంగిలించుటకు, దోచుకొనుటకు వచ్చును. సాతాను నీ ఆనందమును దొంగిలించును. నీవు అత్యంత సంతోషంగాను, ఆనందంగా ఉండుట సాతాను సహించదు. నీవు తిరిగి దేవునిలోనికి రావడం కొరకే ఈ పురుగు సృష్టించబడుతుంది. ఈ పురుగు వలన నీవు అలసి, నీరసించినప్పుడు మాత్రమే నీవు దేవుని వాక్యములోను, ఆత్మలోను ఉంటావు.

దేవుడు సాతానును ఎందుకు సృష్టించాడు? సాతాను అనేది సర్పము. అది నేలమీద ప్రాకును. పిల్లలూ! మీకు సర్పమంటే ఇష్టమా?మంచిది, సర్పమువంటి మనుష్యులు బయట మన చుట్టు ఉంటారు. ఈలోకసంబంధమైన వ్యక్తి సర్పమువంటివాడు. వాడు ఎక్కడికి వెళ్ళును. వాడు నేలపైనే ఉండును. సర్పము సన్నగాను, పొడవుగాను ఉండును. అది ఎప్పుడైనా నీపై

ప్రాకగలదు. నేను యన్.సి లో నివసిస్తున్నప్పుడు నాకు తరిమే పాములు గురించి తెలుసు. అడవిలో నుండి నిన్ను తరిమి, నిన్ను వెంబడించగలవు. నీవు కన్ను తెరిచేలోగా కొండ దిగువకు పరిగెత్తవచ్చును. నా తండ్రి వాటి గురించి చెప్పుచుండెడివారు.

దేవుడు చేసిన ప్రతీదీ మంచిదే. సర్పములు నన్ను ఆశ్చర్యపరుస్తాయి. వ్యక్తియొక్క ముఖారవిందమును చూచి అతను ఈలోక సంబంధమైనవాడా? లేక పరలోకసంబంధమైన వాడా అని చెప్పవచ్చును. లేక ఒక స్త్రీని చూచి లోకసంబంధియా? లేక పరలోక సంబంధియా? అని చెప్పవచ్చు. కొన్నిసార్లు వారి ముఖము ఈలోకములోని చీకటిని, సమస్యలను చూపించును. వారు సర్పమువలె నేలపై ప్రాకుచూ శరీర ఆశలను నెరవేర్చుకొనేవారు. వాక్యములో పురుగు శరీరమునకు సాదృశ్యముగా ఉన్నది.

రెండవదినమున ఉదయానికి దేవుడు ఒక పురుగును సృష్టించినపుడు అది సొరచెట్టును తొలచివేయుట వల్ల అది వాడిపోయినది. సూర్యుడు ఉదయించినపుడు దేవుడు తూర్పు గాలిని సిద్ధము చేసాడు. యోనా 4:7 **"మరునటి ఉదయమందు దేవుడు ఒక పురుగును ఏర్పరచగా అది ఆ చెట్టును తొలచినందున చెట్టు వాడిపోయెను".**

చూడండి! దేవుడు ప్రతిదానిని సిద్ధపరచుచున్నాడు. తూర్పుగాలిని సిద్ధపరుస్తున్నాడు. తూర్పు అనేది దేవుని ప్రత్యక్షత మరియు ఆయనను గూర్చిన అవగాహన. అవి మనము కలిగి ఉండాలని కోరుచున్నాడు. శరీర సంబంధమైన మనస్సును మరియు ఆత్మీయ విషయాలు మనం అర్థం చేసుకున్న స్థితిలో ఉండాలని దేవుని కోరిక. శరీరసంబంధి ఎవరు అనే అవగాహన కలిగినవారుగా ఉండాలని దేవుని కోరిక. ఈలోకములో ఉన్న ప్రతిఒక్కరు గలతీ 5వ అధ్యాయము చదవాలని ఆశపడుతున్నాను. శరీరసంబంధికి, ఆత్మసంబంధికి తేడా అక్కడ కనిపిస్తుంది. 1కొరింధి 15:49లో ''మరియు మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికయు ధరింతము". మనము తిరిగి జన్మించిన వారము కాబట్టి భూసంబంధమైన రూపము కాక, పరలోక సంబంధమైన రూపమును కలిగియున్నాము.

యోనా 4:8 **''మరియు ఎండకాయుగా దేవుడు వేడిమిగల తూర్పుగాలిని రప్పించెను. యోనా తలకు ఎండదెబ్బ తగలగా అతడు సొమ్మసిల్లి బ్రతుకుటకంటే చచ్చుట నాకు మేలనుకొనెను''** దర్శనము అవగాహన మరియు దేవునివాక్కు యోనా మనస్సును మొత్తుట ద్వారా యోనా శరీరసంబంధిత నమ్మకాలను, అవగాహనను పారద్రోలినవి. యోనా సొమ్మసిల్లే వరకు మొత్తుతూనే ఉన్నది. దేవా! నీకు స్తోత్రము. దేవుని కార్యాన్ని నీలో అనుమతించే కొలది, శరీరసంబంధిత వ్యక్తి బలహీన పడతాడు. యోనా 4:8 **అతడు సొమ్మసిల్లి బ్రతుకుటకంటే చచ్చుట నాకు మేలనుకొనెను.** యేసును చూచుట మొదలుపెట్టినపుడు శరీరసంబంధ క్రియలను అసహ్యించుకొంటావు. అవి నీలోను, ఇతరుల లోను కూడా అసహ్యించుకొంటావు. దేవుని స్వభావం యొక్క రుచి ఏమిటో తెలుసుకుంటావు. నీలోను ఇతరుల లోను ఉన్న లోకసంబంధమైన మనస్సును అసహ్యించుకొంటావు. గతములో ఎంత లోకసంబంధిగాను, ఎంత అవిధేయతగాను ఉన్నావో తెలిసికొనుటకు ప్రారంభిస్తావు. క్రీస్తు కొరకు మూల్యం చెల్లించుటకు ఇష్టపడినపుడు ఈ విషయాలు గ్రహిస్తావు. స్వచిత్తము మరణిస్తుంది. చనిపోవుటకు ఇష్టపడుచున్నాను అని బ్రతుకుటకంటే చావే మేలని చెప్తావు. పౌలుకు కలిగిన పరివర్తన వంటిది అతనికి కలిగినది. వారు ఎప్పటికి దానిని పొందుతారు అని పౌలు ఎలుగెత్తి మొర్రపెట్టాడు. ఆత్మ సిద్ధమేగాని శరీరము బలహీనమని యేసు మూడుసార్లు చెప్పియున్నాడు.

ఈ లోకసంబంధమైన బడలికను బట్టి శిష్యులు నిద్రమత్తులో ఉన్నారు. ఆత్మతో సంబంధము (సాన్నిత్యము)ను కలిగి ఉంటే నిద్రమత్తు నీకు రాదు. క్రీస్తును గురించిన లోతైన అవగాహన కొరకు మెళకువ కలిగి ఉంటావు. ఈలోకసంబంధమైనవాటిని గూర్చిన అధికమైన తాపత్ర్యము నీ నిద్రకు కారణం. మనలో ఎవ్వరూ కూడా ఈస్థితిలో ఉండవలసిన సమయం ఇది కాదు. యోనా 4:9,10 **అప్పుడు దేవుడు ఈ సొరచెట్టును గురించి నీవు కోపించుట న్యాయమా? అని యోనాను అడగగా యోనా ప్రాణము పోవునంతగా కోపించుట న్యాయమే?" అనెను.** క్రీస్తువంటి మనస్సు కొరకు అతడు ఆకలి గొనియున్నాడు. తన ఇష్టముగాక దేవుని చిత్తము కొరకు ఆకలిగొని యున్నాడు. **అందుకు యెహోవా కష్టపడకుండను, పెంచకుండను ఒకరాత్రిలోనే పుట్టి పెరిగి, ఒకేరాత్రిలోనే వాడిపోయిన ఈ సొరచెట్టు విషయంలో నీవు విచారపడుచున్నావు.** దేవుని వాక్యం గురించి ఎవ్వరు శ్రమపడలేదు. దేవుడు నీకు ఉచితముగా ఇచ్చాడు. మరొక మాటలో చెప్పాలంటే నీవు కష్టపడకుండను, పెంచకుండను నాలోను, నీలోను దానిని పెంచేవాడు దేవుడే. ఆ విత్తనం రాత్రియందు, చీకటివంటి నీ హృదయంలోనికి వచ్చి నిన్ను విమోచించినది (విడుదల నిచ్చినది). నీ మనస్సు మరల వెనుకకు చీకటి అందకారమునకు వెళ్ళునపుడు అది మరణించినది.

నీనెవెవారు పశ్చాత్తాపపడి విధేయత చూపుట వలన వారిని రక్షించుట న్యాయముకాదా? అనే సత్యాన్ని సొరచెట్టు ద్వారా దేవుడు యోనాకు ఉదహరిస్తున్నాడు. దేవుని వాక్యమునకు, ఆత్మకు విధేయత చూపాలని దేవుడు ఈ అధ్యాయము ద్వారా బోధించుచున్నాడు. యోనా స్వచిత్తము మరణించి క్రీస్తుకు విధేయత చూపుట యోనాకు మంచిది. అది చాలా సులువైనది. అది క్లిష్టమైనది కాదు. యోనాకు భరించుటకు దేవుడు సొరచెట్టును ఉపయోగించాడు. తీగ నీడలో ఉండుట అనగా క్రీస్తులో దాగి యుండుట. నాలో అంటుకట్టబడి ఉంటే నేను మిమ్మును శుద్ధి చేస్తాను అని దేవుడు చెప్పుచున్నాడు. యోహాను 15:12లో చెప్పబడినట్లు నన్ను పోలి లేనివాటిని మీలో నుండి తీసివేయుట ద్వారా మీరు అధికమైన ఫలాలు ఫలించగలరు.

తండ్రి మన కొరకు చేసే పని అదియే. ఆయనను అనుసరించే కుమారుల జీవితాలలో జరిగే రూపాంతరమును గురించి ఆయన చెప్పి దానిపై నమ్మకముంచాలని చెప్పు చున్నాడు. మూడురాత్రులు, మూడు పగళ్ళు భూగర్భములోనికి వెళతానని ప్రభువు ముందుగానే చెప్పియున్నాడు. అది యోనా తిమింగలము గర్భములో ఉన్నట్లుగానే యేసు పాతాళములోనికి వెళ్లవలసి వచ్చినది. మానవ మనస్సులో చోటు చేసుకునే నరకములోనికి ఆయన వెళతాడు. నోవహు దినములలో చనిపోయిన వారి పాతాళమునకు ఆయన వెళ్ళియున్నాడు. అక్కడ ఆయన సమాధానము, క్షమాపణ మరియు కృపను గూర్చి బోధించి వారికి పరిచర్యచేసి పాతాళము నుండి వారిని విడిపించాడు. ఆయన పాతాళలోకమునకు వెళ్ళినపుడు అనేకమందికి బోధించాడు. నీవు క్షమించబడినావు అని నీతో చెప్పుచున్నాడు. ఆయన పునరుత్థానుడైనపుడు అనేకమంది సమాధులలో నుండి లేచారు. వారు యెరూషలేము పట్టణములో నడిచారు. మత్తయి 12:39,40,41 **ఆయన ఇట్లనెను– "వ్యభిచారులైన చెడ్డతరమువారు సూచకక్రియను అడుగుచున్నారు. ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచకక్రియ యేగాని మరి యే సూచకక్రియ యైనను వారికి అనుగ్రహింపబడదు.** ఆయన దేని గురించి మాట్లాడుచున్నాడో వారికి తెలియదు. మరియు జరుగుతున్న దాని విషయమై వారు అజ్ఞానములో ఉన్నారు. యేసు ఆయన మరణం గురించి, పునరుత్థానమును గూర్చి

మాట్లాడు చున్నాడు. యోనా మూడు రాత్రులు, మూడుపగళ్ళు తిమిం గలము కడుపులో నరకమును అనుభవించాడు. నేను భూగర్భము లోనికి వెళ్ళుచున్నాను. పాతాళమునకు వెళ్ళుచున్నాను. పాతాళములోని వారందరి వద్దకు వెళ్ళుచున్నాను. నేను అక్కడికి వెళ్ళాలి అని ప్రభువు చెప్పుచున్నాడు.

ఆయన పునరుత్థానుడైన వెంటనే పాతాళమునకు దిగివెళ్ళినాడు. తరువాత తండ్రియొద్దకు వెళ్ళలేదు. ఆయన పాతాళమునకు వెళ్ళి అక్కడ ఉన్నవారినందరిని విడిపించాలి. ఈ ప్రపంచంలోనున్న ప్రతివారి పాపాలను, అందరి పాతాళములను ఆయన అనుభవించాడు. మూడుది నములు అచ్చట ఉండి మనందరి గురించి వాటినన్నిటిని భరించాడు. మత్తయి 12:41 నీనెవె ప్రజలు యోనా ప్రకటన విని మారు మనస్సు పొందిరి గనుక **విమర్శ సమయమున నీనెవె వారు ఈ తరమువారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేతురు..** వారు ప్రభువుతో లేపబడి ఆయనతో తీర్పు పొందియున్నారు. ''ఈ తరమువారితో నిలువబడి'' అని వ్రాయబడి యున్నది. వారు మారుమనస్సు పొందితిరి గనుక ఈ తరమువారికి తీర్పు తీర్చుదురు అని చెప్పబడి యున్నది. యోనా ప్రకటన విని వారు మారుమనస్సు పొందిరి. అయితే ఇదిగో యోనా కంటె గొప్పవాడిక్కడ ఉన్నాడు. మత్తయి 12:42 "విమర్శ సమయమందు దక్షిణదేశపు రాణి ఈ తరమువారితో నిలువబడి వారిమీద నేరస్థాపన చేయును. ఆమె సొలోమోను జ్ఞానము వినుటకు భూమ్యంతముల నుండి వచ్చెను; ఇదిగో సొలోమోనుకంటే గొప్పవాడిక్కడ ఉన్నాడు" నేను ఎవరిని అనే విషయము మీకు తెలియదు. యెరూషలేములో ఆయన ఎక్కడికి వెళ్ళుచున్నాడో మరియు ఆ సమయంలో ఆయన యేమి చేయబడతాడో తెలియజేయు చున్నాడు. యెరూషలేము వారు దేవుని రాజ్యమును స్వీకరించలేదు. ఆ కారణంచేత ఆ పట్టణం అన్యమతాల వారి వశమైనది. ఆయన రాజ్యము లోనికి వచ్చి, ఆయన నీ కొరకు దాచినవాటిని స్వీకరించుటకు ఇదే నీ కొరకు ఏర్పరచబడిన దినం.

యేసుక్రీస్తును నీ జీవితంలో ప్రభువుగా స్వీకరించుట ద్వారా తండ్రి నీద్వారా, నాద్వారా మానవ జనాం గమునకు బయలుపరచుకునే మంచిరోజు ఈ దినమే. ఎంత గొప్పకాలములో మనము జీవించు చున్నాము.

దేవుని కృప ద్వారా సువార్త మనకు వచ్చినది. రోమా 11:23 **దేవుడు వారిని మరల అంటుకట్టుటకు శక్తిగలవాడు.** 26వ వచనం. **విమోచకుడు సియోనులో నుండి వచ్చి, యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును. నేను వారి పావములను పరిహరిం చినపుడు నా వలన వారికి కలుగు నిబంధన ఇదియే అని వ్రాయబ డినట్లు ఇశ్రాయేలు జనులం దరును రక్షింపబడుదురు.**

దేవుడు మహిమ పరచబ డునుగాక. ఆమెన్.

..............................